ఆంధ్రజ్యోతి
గుంటూరు ● శుక్రవారం
31 జూలై 2015
3

## విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్

# శ్రీనివాసబాబుకు అభినందనలు



**గుంటూరు(విద్య):** వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసబాబు ఈ నెల 25న హైదరాబాద్‌లో జరిగిన ఇండో గ్లోబల్ ఫార్మా ఎక్స్‌పో సమ్మిట్‌లో నానోటెక్నాలజీ పర్ ఎపిక్యూటేనియస్ డెలివరి ఆఫ్ వ్యాక్సిన్ అనే అంశంపై చేసిన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అభినందన పత్రాన్ని అందజేశాయి. సదస్సును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీ అండ్ కామర్స్, ఓమిక్స్ ఇంటర్నేషనల్, ఇండస్ ఫౌండేషన్, ఎక్స్‌పోర్ట్ ప్రొమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మా ఎక్సిల్)లు సంయుక్తంగా నిర్వహించాయి. సదస్సులో మన దేశంలోని ఫార్మా పరిశ్రమలు, హెల్త్‌కేర్ రంగంలోని నిపుణులు ఒక వేదికపైకి వచ్చి ఈ రంగాల అభివృద్ధి గురించి చర్చించాయి. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసబాబును విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు కృష్ణదేవరాయలు అభినందించారు.